తెలంగాణ జాతిపిత కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఖమ్మం నగరంలోని మమత హాస్పిటల్ ఆవరణంలో జరిగిన వేడుకల్లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనతో విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు 14నెలల్లోనే కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. ఖమ్మంలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ కేసీఆర్ ఆనవాళ్లను చెరిపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదన్నారు. వచ్చేది బీఆర్ఎస్ సర్కార్, కాబోయే సీఎం కేసీఆర్ అని రైతులు కొంతకాలం ఓపికపట్టాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ కేసీఆర్ 10ఏళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో గొప్పగా అభివృద్ధి చెంది బంగారుమయంగా రూపుదాల్చిందన్నారు. 500పైగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు.

- నమస్తే నెట్‌వర్క్

ఖమ్మం: మహిళకు కేక్ తినిపిస్తున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

మధిర: డ్యాన్స్ చేస్తున్న లింగాల, బీఆర్ఎస్ నాయకులు

ఖమ్మం: మొక్కలు నాటుతున్న తాతా మధు , సండ్ర

ఎర్రుపాలెం: బీఆర్ఎస్ కార్యాలయంలో..

ఖమ్మం: మొక్కలు నాటుతున్న బీఆర్ఎస్ యువజన విభాగం నేత మాటేటి కిరణ్

మధిర(చింతకాని): లచ్చగూడెంలో..

వేంసూరు: రామన్నపాలెంలో..

పెనుబల్లి: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సత్తుపల్లి టౌన్: వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

ఖమ్మం అర్బన్: విద్యార్థినులతో కలిసి ఎస్‌బీఐటీలో మొక్కలు నాటిన వైర్మన్ గుండాల కృష్ణ

తిరుమలాయపాలెంలో..

కూసుమంచి: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొణిజర్ల: తీగలబంజరలో..

బోనకల్లు: శాంతినిలయంలో..

ముదిగొండ: కేక్ కట్ చేస్తున్న నాయకులు

రఘునాథపాలెం: మధర్ థెరిస్సా ఆశ్రమంలో..

పెనుబల్లి: కల్లూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

బోనకల్లు: కలకోటలో క్షీరాభిషేకం చేస్తున్న దంపతులు

వైరాటౌన్: కేక్ కట్ చేస్తున్న నాయకులు

కారేపల్లి:రామలింగాపురంలో..

ఖమ్మం: వికలాంగుల కేంద్రంలో కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్‌రావు

మధిర(చింతకాని): నాగిలిగొండలో..

ఘనంగా మదర్సా వార్షికోత్సవం

ఖమ్మం, ఫిబ్రవరి 17 : ఖమ్మం నగరంలోని గొల్లగూడెంలో గల తాలీముల్ ఇస్లాం మదర్సా వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ప్రముఖ ఇస్లాం ధార్మిక పండితుడు మహ్మద్ అబ్దుల్ ఖవీ మాట్లాడుతూ పవిత్ర గ్రంథం ఖురాన్‌ను ప్రతి ముస్లిం కుటుంబం ప్రేమించాలన్నారు. ఈ సందర్భంగా మదర్సాలో ఖురాన్ కంఠస్థం చేసిన 12మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. తెలుగు ఆధ్యాత్మిక ప్రసంగకర్త ముఫ్తీ సులేమాన్ అజ్మల్, మౌలానా సయిద్ అహ్మద్ ఖాస్మీ, మౌలానా ముఫ్తీ మహ్మద్ జలాలుద్దీన్, నగరానికి చెందిన పలువురు ఉలేమాలు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

చెవిలో పువ్వులతో జర్నలిస్టుల నిరసన

రఘునాథపాలెం, ఫిబ్రవరి 17 : జర్నలిస్టులకు కేటాయించిన 23 ఎకరాల స్థలాన్ని తక్షణమే జర్నలిస్టులకు అప్పగించి ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాలని ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేశ్‌బాబు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత మూడు దశాబ్దాలుగా జర్నలిస్టులు సొంత ఇంటి స్థలం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ జర్నలిస్టులు చెవిలో పువ్వులతో నిరసన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు అమరవరపు కోటేశ్వరరావు, నారాయణరావు, ప్రసాదరావు, చక్రవర్తి, షేక్ జానీపాషా, రాంబాబు, గోపి, జగదీశ్, జీవన్‌రెడ్డి, ఈశ్వరి, రోజా, శ్రీదేవి, సంతోష్, తిరుపతిరావు, పానకాలరావు, గోవింద్ పాల్గొన్నారు.

త్రివేణి విద్యాసంస్థలకు పురస్కారం

అవార్డును స్వీకరిస్తున్న త్రివేణి డైరెక్టర్ వీరేంద్రచౌదరి

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 17: విద్యారంగంలో చేస్తున్న కృషికి గాను సుచిర్ ఇండియా ఫౌండేషన్ త్రివేణి విద్యాసంస్థలకు ఛాత్రలయ పురస్కారం అవార్డును డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి అందుకున్నారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అవార్డును అందజేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కృష్ణవేణి–త్రివేణి విద్యాసంస్థల అధినేత యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, మురళీకృష్ణ, స్వప్న, ముస్తఫా, అశోక్, చార్లెస్, సందీప్ పాల్గొన్నారు.

చెక్‌పోస్టును సందర్శించిన ఏఎంసీ చైర్మన్

రఘునాథపాలెం, ఫిబ్రవరి 17 : ఖమ్మం నగరం ఇల్లెందు క్రాస్‌రోడ్డులో గల వ్యవసాయశాఖ చెక్‌పోస్టును సోమవారం ఖమ్మం వ్యవసామ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది రాము, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత

కొణిజర్ల, ఫిబ్రవరి 17: మండలంలోని చిన్నగోపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రవాస భారతీయుడు వెనిగల్ల రవికుమార్ సోమవారం పరీక్షా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వార్షిక పరీక్షల నిమిత్తం ప్యాడ్లు, పెన్నులు, స్కేల్స్, పెన్సిళ్లు అందజేశారు. కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ అధ్యక్షుడు వెనిగళ్ల అనిల్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోపెల మార్క్, ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు, షేక్ రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

నేడు మిర్చి మార్కెట్ ఎదుట మహాధర్నా

ఖమ్మం రూరల్: మాట్లాడుతున్న నాయకులు, పెనుబల్లి: కల్లాల్లో ఆరబోసిన మిర్చిని పరిశీలిస్తున్న నాయకులు, వైరాటౌన్: మాట్లాడుతున్న బొంతు రాంబాబు

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 17: మిర్చిపంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10:00 గంటలకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద చేపట్టనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర నాయకుడు మహ్మద్ మౌలానా, రైతుసంఘం నాయకుడు వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ముత్తగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అరుగాలం కష్టించి, అధిక పడ్డీలకు అప్పులు చేసి పంట పండించిన మిర్చి రైతు పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్నారు. గతేడాది ఇదే మార్కెట్లో క్వింటా రూ.20వేలు పలికితే, నేడు అదే పంటకు క్వింటాల్ రూ.10వేలు మాత్రమే పలుకుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బానోత్ రాంకోటి, శంకరయ్య, పుచ్చకాయల సుధాకర్, శంకర్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో మిర్చిబోర్డు ఏర్పాటు చేయాలి

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 17: ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేసి మిర్చి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని కామంచికల్, కాచిరాజుగూడెం గ్రామాలలో కల్లాల దగ్గర ఉన్నటువంటి మిర్చిపంటను రైతు సంఘం ఆధ్వర్యంలో నాయకులు పరిశీలించారు.

ఖమ్మం రూరల్: మిర్చిపంటను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

రమేశ్ మాట్లాడుతూ మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రైతు ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి మిర్చిపంటను పండిస్తే మార్కెట్‌లో క్వింటా రూ13వేలు పలకడం దారుణమన్నారు. క్వింటాల్ రూ25వేలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఉరడి సుదర్శన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వీరయ్య చౌదరి, రామకృష్ణ, ఉపేందర్,రాంబాబు, వెంకన్న, వెంకటరమణ పాల్గొన్నారు.

మిర్చికి రూ.25 వేలు మద్దతు ధర ఇవ్వాలి

పెనుబల్లి, ఫిబ్రవరి 17: మిర్చి క్వింటాకు రూ.25 వేలు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని తెలంగాణ రైతుసంఘం పెనుబల్లి మండల అధ్యక్షుడు నల్లమల అరుణప్రతాప్, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరుపతిరావు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని రంగారావుబంజరలో మిర్చి కల్లాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. మంగళవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఖమ్మం పరిసర ప్రాంతాల్లో మిర్చి సాగవుతున్న నేపథ్యంలో ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రైతులు సంబరం రామ్మూర్తి, సత్యానందం, రామారావు, ఓరుగంటి రామకృష్ణ, సంబోజు వెంకటేశ్వర్లు, పగడల సత్యం, వెంకన్న, ముప్వ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మిర్చిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

వైరాటౌన్, ఫిబ్రవరి 17: మిర్చి క్వింటాల్‌కు రూ.25వేలు ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వైరా పట్టణ అధ్యక్షులు మల్లెపాటి రామారావు, కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు కోరారు. సోమవారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఫిబ్రవరి 18 మంగళవారం ఉదయం 8.30 గంటలకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద రైతుల మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. బొంతు సమత, దొడ్డపనేని కృష్ణార్జున్‌రావు, నారికొండ అమరేంద్ర, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన డీఎస్సీ-2008 ఉపాధ్యాయులు

బోనకల్లు, ఫిబ్రవరి 17: డీఎస్సీ–2008లో మండలానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులను డీఈవో నియమించారు. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు అనిత, రాజవేణు, ఆంజనేయులు ఎంఈవో దామాల పుల్లయ్యకు జాయినింగ్ ఆర్డర్లను సోమవారం అందజేశారు. విధుల్లో చేరిన ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, నాయకులు సద్దా బాబు, రావినూతల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సీహెచ్. వెంకటేశ్వరరావు, సీసీవో మల్లికార్జున్, ఎం ఆర్‌సీ సిబ్బంది నాగుల్‌మీరా, అబ్రహం పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావును పరామర్శించిన లింగాల

మధిర, ఫిబ్రవరి 17: పట్టణంలోని తిరువీధుల వెంకటేశ్వరావు అనారోగ్యానికి గురికావడంతో సోమవారం జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్‌రెడ్డి, నాయకులు బిక్కి ప్రసాద్, చావా వేణు, కర్నాటి శ్రీనివాసరావు, యన్నంశెట్టి అప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, కటికల సత్యనారాయణరెడ్డ, కపిలవాయి జగన్మోహన్‌రావు, రామిరెడ్డి, చిన్నగిరి ప్రసాద్, భువనగిరి నారాయణరావు, మారబోయిన ప్రసాద్, పరిశ శ్రీనివాసరావు, ఆళ్ల నాగబాబు, ఉమామహేశ్వరరెడ్డి, తొగరు ఓంకార్, ఖాదర్, నర్సింహారావు, బత్తుల శ్రీనివాసరావు, నాగబోయిన నాగబాబు, వేల్పుల శివ పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావును పరామర్శిస్తున్న కమల్‌రాజు

ఆలయ ప్రతిష్ఠకు పార్థసారథిరెడ్డిని ఆహ్వానించిన కమిటీ సభ్యులు

వేంసూరు, ఫిబ్రవరి17: మండలంలోని ద్వారకాపురం 7వ లైన్‌లో మార్చి 9న జరుగనున్న శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠకు హాజరుకావాలని రాజ్యసభ్యులు బండి పార్థసారథిరెడ్డిని సోమవారం కందుకూరు షిర్డీసాయి మందిరంలో కమిటీ సభ్యులు కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ బాధ్యులు ద్రోణంరాజు మల్లికార్జునశర్మ, వందనపు సత్యనారాయణ, ఆలయ వ్యవస్థాపకులు రాగాల చంద్రారెడ్డి, చైర్మన్ సోమిరెడ్డి శ్రీధర్ పాల్గొన్నారు.

హమాలీ, మిల్ వర్కర్స్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

వైరాటౌన్, ఫిబ్రవరి17: ఖమ్మంలో ఫిబ్రవరి 21న రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగనున్న ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాల్గో మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం కరపత్రాలు ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26వేలు ఉండేవిధంగా రూపొందించాలన్నారు. కార్యక్రమంలో వెంకటేష్, వెంకటేశ్వర్లు, గోపయ్య, భద్రయ్య, కుటుంబరావు పాల్గొన్నారు.

నేడు గ్రామీణ వైద్యుల రాష్ట్ర మహాసభ

వైరాటౌన్, ఫిబ్రవరి 17: గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర మహాసభ మంగళవారం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిట్టల నాగేశ్వరరావు, అనంతరాపు వెంకటాచారి తెలిపారు. సోమవారం వైరాలో ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీల సంఘాల సమ్మేళనంతో గ్రామీణ, పట్టణ వైద్యునికి ప్రభుత్వపరంగా తగిన గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నంద్రు సుదర్శన్‌రావు, నెమలికొండ మణికుమార్, సురేష్, దాసరి శ్రీను, కోటపర్తి బ్రహ్మం, నాగేంద్రరావు, నవీన్ కోరారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలి

ప్రజావాణిలో వినతిపత్రం అందజేస్తున్న ప్రజలు

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 17: తిరుమలాయపాలెంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో గ్రామస్తులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. మిషన్ భగీరథ ద్వారా రఫరా అవుతున్న తాగునీరు సరిపోవడం లేదని అన్నారు. ఎంపీడీవో, పంచాయతీ కార్యాలయాల్లో వేసిన బోర్లకు మోటర్లు అమర్చి తాగునీరు సరఫరా చేయాలని కోరారు. కార్యక్రంలో కొమ్ము పూలే, నేలమర్రి ఏసుబాబు, కొమ్ము నితీశ్, మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలి

దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్

మధిర, ఫిబ్రవరి 17: రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ రాచబండి రాంబాబు సూచించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణీ కార్యక్రమంలో కొత్త రేషన్‌కార్డులు, కార్డులు చేర్పులు, మార్పుల కోసం ప్రజలనుంచి దరఖాస్తులను తహసీల్దార్ స్వీకరించారు. రేషన్‌కార్డుల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకున్న వారి దరఖాస్తులు పరిశీలిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మొక్కజొన్న పంటలను రక్షించాలి

బోనకల్లు, ఫిబ్రవరి 17: నాగార్జునసాగర్ బోనకల్లు బ్రాంచ్ కెనాల్‌కు నిరంతరం నీటిని విడుదల చేసి మొక్కజొన్న పంటలను రక్షించాలని కోరుతూ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు సోమవారం బోనకల్లులోని రైతువేదికలో నిర్వహిస్తున్న ప్రజావాణీలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కజొన్న పంటలు నీటి ఎద్దడితో వాడిపోతున్నాయన్నారు. ఇప్పటికే కంకిదశలో ఉన్న మొక్కజొన్న పైరు సాగునీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో దిగుబడి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వారబందీ ఎత్తివేసి నిరంతరం నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, నాయకులు గుంపుల జయరాజు, అంగడాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్లే దాడులు

పెనుబల్లి, ఫిబ్రవరి 17: మండలంలోని కుప్పెనకుంట్ల గ్రామంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కళాశాల సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య జరిగిన గొడవకు అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు బెజవాడ సాయిశేషు అన్నారు. సోమవారం పెనుబల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జూనియర్ విద్యార్థులపై సీనియర్ విద్యార్థులు దాడి చేస్తున్న సమయంలో ఉపాధ్యాయులు, అధికారులు ఎక్కడికెళ్లారని, గొడవలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఇలప్రోలు మణికంఠ, మండల అధ్యక్ష, కార్యదర్శులు భాను, శ్రీకర్, స్వామి, కల్లూరు మండల అధ్యక్షుడు ప్రేమ్, నాయకులు తరుణ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లింగమంతుని జాతర

ముదిగొండ, ఫిబ్రవరి 17: యాదవుల ఆరాధ్య దైవం లింగమంతుని జాతర ముదిగొండలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కోలాట నృత్యాలు, డప్పు చప్పుల్లు, డీజే హోరులో మహిళలు బోనమెత్తి గ్రామ శివారులోని పెద్ద గుట్ట వరకు ర్యాలీగా తరలి వెళ్లారు. అనంతరం లింగమంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు.